ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -100 పేజీలు - 04 వెల - 04/- శనివారం 25 ఏప్రిల్ 2026



# ఈడీ మెరుపు దాడులు..

**ఏపీ లిక్కర్ స్కామ్‌లో కీలక నిందితుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు**

**మద్యం కుంభకోణంలో మనీ లాండరింగ్ కోణాన్ని విచారిస్తున్న ఈడీ**

**చెవిరెడ్డి, ధనుంజయరెడ్డి, రాజ్ కెసిరెడ్డి తదితరుల నివాసాల్లో సోదాలు**

**లిక్కర్ స్కామ్ లో వీరంతా కీలక పాత్ర పోషించినట్టు ఇప్పటికే గుర్తించిన సిట్**

**అమరావతిఏప్రిల్24ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను కుదిపేస్తున్న లిక్కర్ స్కామ్ కేసులో నేడు మరో కీలక సన్నివేశం చోటు చేసుకుంది. వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణంలో మనీ లాండరింగ్ కోణాన్ని విచారిస్తున్న ఈడీ అధికారులు... కేసులోని ఐదుగురు కీలక వ్యక్తుల నివాసాలు, కార్యాలయాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. **మిగతా 2లో...**

# వ్యవసాయంలో సమూల మార్పులే లక్ష్యం

## వ్యవసాయ రంగంపై ఉన్నతస్థాయి సమీక్ష




**ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పీఎండీఎస్ విధానం అమలు**

**రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం ఆదేశం**

**రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రణాళిక**

**సాంకేతికత వినియోగంతో రైతులకు మెరుగైన సేవలు**

**ఈ ఏడాది 11 లక్షల హెక్టార్లలో ప్రకృతి సేద్యం లక్ష్యం**



**అమరావతిఏప్రిల్24ఆంధ్ర ప్రగతి**
రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం చూపే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో, దానిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టింది. వ్యవసాయ రంగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం జరిపిన ఉన్నతస్థాయి సమీక్షలో ఈ అంశంపై ప్రధానంగా చర్చించారు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల వల్ల సగటు వర్షపాతం 92 శాతానికే పరిమితం కావచ్చని అధికారులు**మిగతా 2లో...**

# కర్నూలులో పెట్రోల్ బంకులు మూత




# మహిళా బిల్లును అడ్డుకున్నారు...

## ఇండియా కూటమిపై రాష్ట్రవ్యాప్త నిరసనలకు సీఎం చంద్రబాబు పిలుపు


**ఈ నెల 30లోగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో ఆందోళనలు చేయాలని ఆదేశం**

**'స్త్రీ శక్తి' పేరుతో సదస్సులు నిర్వహించి వాస్తవాలు వివరించాలని సూచన**

**డీలిమిటేషన్ సాకుతో కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే బిల్లును అడ్డుకున్నాయని ఆరోపణ**

**ఎన్డీఏ మహిళా పక్షపాతి అని.. ఇండియా కూటమి మహిళా వ్యతిరేకి అని వ్యాఖ్య**

**అమరావతిఏప్రిల్24ఆంధ్ర ప్రగతి**
పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి పక్షాలు అడ్డుకున్నాయని ఆరోపిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఎన్డీఏ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇవాళ ఆయన ఎన్డీఏ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్,**మిగతా 2లో...**





# బీజేపీలోకి రాఘవ్ చద్దా

**ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ..**

**మూడింట రెండొంతుల మంది ఆప్ రాజ్యసభ ఎంపీలతో కలిసి బీజేపీలో విలీనం!**

**పార్టీ తన ఆశయాలకు దూరమైందంటూ చద్దా విమర్శలు**

**రాజ్యసభ ఉపనేత పదవి నుంచి తొలగింపే కారణమని ప్రచారం**

**ఢిల్లీఏప్రిల్24ఆంధ్ర ప్రగతి**
ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి భారీ రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు, కీలక నేత, రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా బీజేపీలో చేరనున్నట్లు సంచలన ప్రకటన చేశారు. **2లో...**

# డ్రైవర్ హత్య కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు అరెస్ట్

**రాజమండ్రి కోర్టు బయట అనంతబాబును అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**బెయిల్ రద్దు పిటిషన్ విచారణకు హాజరైన సమయంలో ఘటన**

**గత నాలుగేళ్లుగా ఈ కేసు విచారణలో పలు మలుపులు**

**అమరావతి**
దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్ (అనంతబాబు)ను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం నాడు**మిగతా 2లో...**



# కృష్ణా తీరాన సింగపూర్ మెరుపులు...

**మెరీనా బ్యారేజీని పరిశీలించిన ఏపీ మంత్రులు**

**సింగపూర్ పర్యటనలో మెరీనా బ్యారేజీని సందర్శించిన ఏపీ మంత్రుల బృందం**

**వరద నియంత్రణ, నీటి సంరక్షణ విధానాలపై అధ్యయనం**

**అమరావతిఏప్రిల్24ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఆధునిక హంగులతో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా సింగపూర్ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రుల బృందం, అక్కడి ప్రసిద్ధ మెరీనా బ్యారేజీని సందర్శించి అధ్యయనం చేసింది. వరద నియంత్రణ, నీటి సరఫరా, పర్యాటకాన్ని ఒకేచోట మేళవించిన **మిగతా 2లో...**




# హుగ్లీ నదిలో ప్రధాని విహారం

**బెంగాలీల్లో గంగానదికి ప్రత్యేకత ఉంది**

**ఎక్స్ వేదికగా ఫోటోలు పంచుకున్న మోడీ**

**కోల్‌కతా,ఏప్రిల్24ఆంధ్ర ప్రగతి** పధాని నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని హుగ్లీ నదిలో బోట్ రైడ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కెమెరాను చేతపట్టి నది అందాలను క్లిక్‌మనిపించారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన ఎక్స్‌లో పంచుకున్నారు. హుగ్లీ నది బెంగాల్ సంస్కృతితో ముడిపడి ఉందని మోదీ పేర్కొన్నారు. **మిగతా 2లో...**



# ఆర్టీసీ సమ్మెకు బలయిన శంకర్‌గౌడ్

**పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం**

**చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి**

**సిఎం రేవంత్‌మంత్రి పొన్నంల సంతాపం**



**హైదరాబాద్,ఏప్రిల్24ఆంధ్ర ప్రగతి**
ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అపోలో ఆస్పత్రిలో శంకర్ గౌడ్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తైంది. **మిగతాది 2లో...**

# ప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ చర్చలు ఫలప్రదం..



**తెలంగాణలో రోడ్డెక్కనున్న బస్సులు!**

**సమ్మె విరమించేందుకు కార్మిక సంఘాల అంగీకారం**

**శనివారం ఉదయం నుంచి యథావిధిగా బస్సు సర్వీసులు**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన భేటీ**

**అధికారికంగా వెలువడనున్న ప్రకటన**

**హైదరాబాద్,ఏప్రిల్24ఆంధ్ర ప్రగతి**
తెలంగాణలో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మెకు తెరపడనుంది. ప్రభుత్వంతో ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నేతలు జరిపిన చర్చలు ఫలప్రదంగా ముగిశాయి**2లో...**

# బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా 6-14 సంవత్సరాల పిల్లలందరినీ బడిలో చేర్పించాలి.

**..ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ బడుల గురించి అవగాహన కల్పించిన కలెక్టర్.డా.ఏ.సిరి.**





**ఆంధ్ర ప్రగతి కర్నూలు, ఏప్రిల్ 24:**
బడి పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా 6-14 సంవత్సరాల పిల్లలందరినీ బడిలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం "బడి పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి మండల కేంద్రం హరిజనవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను చేర్పించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.. అనంతరం ఇంటింటికి వెళ్లి విద్యార్థులను, తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య, వసతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "బడి పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 14 సంవత్సరాల పిల్లలను వంద శాతం బడిలో చేర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఎన్రోల్మెంట్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంటింటికి వెళ్లి, తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలలో ఉన్న సౌకర్యాలను, వివరించి వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ ముందుగా 5 వ తరగతి చదవడం పూర్తై 6 వ తరగతి కి వెళ్తున్న విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి రోజూ డిక్షనరీ నుండి కొత్త 5 రకాల ఇంగ్లీష్ పదాలను నేర్చుకోవాలన్నారు. న్యూస్ పేపర్ చదువుకోవాలని, స్టోరీ బుక్స్ చదువుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు బయట తిరగకూడదన్నారు. ఎక్కువ నీరు తాగాలన్నారు.. టీచర్లు విద్యార్థులపై చూపే శ్రద్ధను కలెక్టర్ ప్రశంసిస్తూ, "ఉపాధ్యాయులు ఎంత బాగా కేర్ తీసుకుంటే అంత మంది పిల్లలు పాఠశాలలో చేరుతారని" కలెక్టర్ పేర్కొన్నారు. 5 వ తరగతి పూర్తి చేసిన 41 మంది విద్యార్థులు 100 శాతం సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో 6 వ తరగతి చేరడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీ నుండి 1 వ తరగతికి నూతన అడ్మిషన్ తీసుకున్న పిల్లలతో కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లా, మండలం, గ్రామం పేర్లు అడగగా వారు చాలా చక్కగా సమాధానం ఇవ్వడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సెంటర్ లో ఏ ఏ భోజనాలు పెట్టేవారు అని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న 42 మంది పిల్లలో, 36 మంది పిల్లలు ఫస్ట్ క్లాస్‌లో అడ్మిషన్ తీసుకున్నారని, మిగిలిన వారు కూడా ఎన్రోల్మెంట్ అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో ఉన్న పిల్లలు హరిజనవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతిలో చేరిన పిల్లలకు కలెక్టర్ తల్లిదండ్రులకు అడ్మిషన్ పత్రాలను అందచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు చెప్తున్న పాఠాలకు, కల్పిస్తున్న మౌలిక సదుపాయాలకు సంతృప్తి వ్యక్తం చేసిన తల్లులు""బడి పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి మండల కేంద్రం హరిజనవాడలో వరలక్ష్మి, జస్టిన్, మహేశ్వరి ఇళ్లకు కలెక్టర్ వెళ్ళి ప్రభుత్వ బడుల్లో ఉన్న నాణ్యమైన విద్య, వసతులపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన, రుచి, శుచికరమైన మధ్యాహ్న భోజనం, యూనిఫార్మ్, పుస్తకాలు తదితర వసతులన్నీ కల్పించడం జరుగుతుందని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. తల్లులు స్పందిస్తూ తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నారని, వచ్చే తరగతికి కూడా ప్రభుత్వ పాఠశాలలోనే అడ్మిషన్ తీసుకున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు చాలా బాగా ఉన్నాయని, ఉపాధ్యాయులు చాలా బాగా పాఠాలు చెబుతున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిఈఓ సుధాకర్, సర్వ శిక్ష అభియాన్ పిఓ లోకరాజ్, ఎమ్ ఈ ఓ పద్మావతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం విస్తరించాలి.

**..ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తున్న పీఎండీఎస్. -..జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.**





**ఆంధ్ర ప్రగతి కల్లూరు /తడకనపల్లి, ఏప్రిల్, 24:**
ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం విస్తరించాలని, ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడంలో పీఎండీఎస్ ప్రధాన పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు మండలం తడకనపల్లి గ్రామంలో ధర్తీ మాతా బచావ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు పీడీఎంఎస్ విత్తనాల కిట్లను అందజేసి, ప్రకృతి వ్యవసాయం సాగు చేసిన రైతులు పంటలను పరిశీలించారు. అనంతరం కె. రాముడు పొలంలో పిడిఎమ్ఎస్ విత్తనాలను చల్లి పీడీఎంఎస్ విత్తనాల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎండీఎస్ అంటే వర్షాధారిత ప్రాంతాలలో, భూమిలో తేమ లేనప్పుడు విత్తనాలు వేసే విధానం అని తెలిపారు. ఈప్రక్రియ ద్వారా వేసవిలో భూమి ఖాళీగా ఉన్నప్పుడు, వర్షాలు పడటానికి ముందే (మే-జూన్ సమయంలో) 30 రకాల నవధాన్యాలు, ఇతర విత్తనాలను కలిపి పొలంలో చల్లుతారని, ఈ విత్తనాలు వర్షం పడగానే మొలకెత్తి, భూమికి అవసరమైన పోషకాలను అందిస్తాయని తెలిపారు. రైతులు ప్రకృతి సాగు విధానాన్ని అనుసరించాలని, ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన ఒక మహిళ రైతు 70 సెంట్ల భూమిలో సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసి సంవత్సరానికి రూ.2.50 లక్షల ఆదాయం పొందిన విషయాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. రసాయన ఎరువులతో సాగు చేసిన వంకాయ పంట మరియు సేంద్రియ ఎరువులతో సాగు చేసిన పంట మధ్య తేడాను ప్రత్యక్షంగా గమనించామని, సేంద్రియ పద్ధతులు రైతులకు దీర్ఘకాలిక లాభాలను అందిస్తాయని వివరించారు. ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, మొదటిసారి ప్రారంభించే రైతులు కనీసం తమ భూమిలో 50 శాతం ప్రాంతంలో సేంద్రియ పద్ధతులను అమలు చేసి ఫలితాలు పరిశీలించాలని సూచించారు. భూమి ఆరోగ్యం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, రసాయన వ్యవసాయం వల్ల భూమి సారం తగ్గడంతో పాటు అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. ఒకే పంటపై ఆధారపడకుండా, రైతులు బహుళ పంటలు సాగు చేయాలని, పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు వంటి పశువులను పెంచడం ద్వారా అదనపు ఆదాయం పొందడమే కాకుండా, ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన సేంద్రియ ఎరువులు కూడా సిద్ధం చేసుకోవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ సంఘాల్లో సభ్యత్వం పొందితే, ఆధునిక వ్యవసాయ యంత్రాలు తక్కువ ధరలో అందుబాటులోకి వస్తాయని, అందువల్ల తప్పనిసరిగా సంస్థల్లో నమోదు కావాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి నీటి పొదుపు పద్ధతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, ఇతరులకు 60-70 శాతం వరకు సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. అలాగే జలధారజలహారతి వంటి కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాల పెంపుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తున్నప్పటికీ, ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత అవసరమని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, తహశీల్దార్ ఆంజనేయులు, గ్రామ పెద్దలు జుబేదా, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 30న ఎస్ పి వై ఇండస్ట్రీస్ నందు ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్.

**..డి ఆర్ ఓ రాము నాయక్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 24:**
ఈనెల 30 వ తేదీన నంద్యాల పట్టణంలోని ఎస్ పి వై ఇండస్ట్రీస్ లిమిటెడ్ నందు ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ సచివాలయం నుంచి డిజాస్టర్ మేనేజ్మెంట్ డైరెక్టర్ ప్రకర్ జైన్, ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎదుర్కొనేందుకు రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి డిఆర్ఓ రాము నాయక్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డిఆర్ఓ రాము నాయక్ మాట్లాడుతూ... ప్రకృతి వైపరీత్యాల వల్ల అనుకోని సంఘటనలు జరిగినప్పుడు వాటిని ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలకు సంబంధించి ఈనెల 30 వ తేదీన నంద్యాల పట్టణంలోని ఎస్ పి వై ఇండస్ట్రీస్ లిమిటెడ్ నందు మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. భారీ వర్షాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు తదితర విపత్తుల నుండి సంరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది హాజరై మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం.!

**..ప్రారంభించిన నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.**

**..జిల్లా జట్టుకు ఎంపికైన వారు మార్కాపురం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు**

**: జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి.**

**చదరంగం ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్జీవోస్ కాలనీ లో ఉన్న సత్య సాయి ఇంగ్లీష్ మీడియం లో 13 సంవత్సరాలలోపు బాల బాలికలకు వేరువేరుగా జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవం కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ రిబ్బన్ కత్తిరించి టోర్నమెంట్ ను లాంచనంగా ప్రారంభించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయని అన్నారు. మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని,దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లలలో మేధో వికాసం జరుగుతుందన్నారు.
విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, కళలలో పాల్గొనడం వలన వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని,క్రమశిక్షణ కూడా అలవడుతుందని అన్నారు. గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం అలబడుతుందని , తద్వారా చిన్న విషయాలకు కృంగి పోకుండా ఉండడానికి క్రీడలు తోడ్పడతాయని అన్నారు. క్రీడలలో క్రమం తప్పని నిరంతర సాధన విజయానికి సోపానం అన్నారు.నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈరోజు జరిగే పోటీలలో విజేతలుగా నిలిచిన వారు మార్కాపురం జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ తేదీలను ప్రకటించిందని, తదనుగుణంగా జిల్లా జట్టు ఎంపిక కోసం జిల్లా స్థాయి టోర్నమెంట్లు నిర్వహిస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సత్య సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ రామిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ మణికంఠ రెడ్డి,నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, టోర్నమెంట్ ఆర్బిటర్ సుజాత,150 మంది క్రీడాకారులు,వారి తల్లిదండ్రులు, చెస్ కోచ్ లు పాల్గొన్నారు.

# ఆటోనగర్లో భూమా దంపతులకు ఘనంగా అర్పించిన మాజీ ఎమ్మెల్యే భూమా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:** నంద్యాలలోని ఆటోనగర్ నందు భూమా శోభా ఘాట్ వద్ద దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే శ్రీ భూమా బ్రహ్మానంద రెడ్డి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన భూమా శోభా నాగిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, ఆమె సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ప్రజల పట్ల అపారమైన ప్రేమ, సేవా తత్వం, రాజకీయాల్లో ఆమె చూపిన ధైర్యం, నిబద్ధతను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. భూమా శోభా నాగిరెడ్డి ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకురాలిగా నిలిచారని, ఆమె చూపిన మార్గం అందరికీ ఆదర్శమని అన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భూమా కుటుంబ అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి ఆమెకు నివాళులు అర్పిస్తూ, ఆమె జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

# న్యాయం చేయండి మహా ప్రభో అంటూ..

## కే సి కెనాల్ ఆఫీస్ ఎదుట దీక్ష చేస్తున్న రైతన్న..!

### బక్క చిక్కిన రైతన్న దీన గాథ..

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:**
న్యాయం చేయండి మహాప్రభు అంటూ కే సి కెనాల్ ఆఫీస్ ఎదుట దీక్ష చేపట్టిన రైతన్న.
చిత్తకుంట్ల గ్రామం వాస్తవ్యుడు ఎటువంటి చిన్న హుస్సేనయ్య దీనగాథఅధికారులకు కనువిప్పు కలిగిస్తుందేమో చూడాల్సిందే...
కానాల గ్రామ చెరువు తూము మూసివేసినందున ఆ చెరువు కింద పారే 2500 ఎకరాలకు ఆగిన నీరు. ఆ కారణంగా పంటలు పడడం లేదు చిన్న హుస్సేనయ్య సర్వేనెంబర్ 19/1,19/3, మొత్తం మూడు సెంట్ల విస్తీర్ణంలో పిడబ్ల్యూడి కాలువ పోవడం వల్ల ఆ కెనాల్ ను జూలేపల్లి వరకు పూర్తిగా రైతులు పూడ్చివేశారు ప్రస్తుతం మోటర్ల ద్వారా మరియు వంక ద్వారా నీళ్లు పంటకు పెట్టుకుంటున్న కూడా పంటలు అక్కడికక్కడే వండుతున్నాయి కొందరు రైతుల పొలాల పరిస్థితి పూర్తిగా బీడు పడుతున్నాయి.
తక్షణమే కాలువను పునరుద్ధరించి మా పంట పొలాలకు నీళ్లు అందించే విధంగా అధికారులు సహాయం చేయగలరని కాల్వను సర్వేల ద్వారా కొలతలు వేయించి కాలువను పునరుద్ధరింప చేయాలని కోరుకుంటున్న రైతు చిన్న ఉసేనయ్య.
సదరు కాల్వ గురించి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా కూడా అధికారులు పట్టించుకోలేని



పరిస్థితి సర్వే చేయమని ఎన్నిసార్లు బతిమిలాడుకున్నా పట్టించుకోని పరిస్థితి.
రైతులపై కక్ష సాధింపు ఎందుకు పంటలు పండించే రైతే పరిస్థితి ఇలా ఉంటే మా బతుకు జీవనాధారం ఏది అని వాపోతున్న రైతు హుసేన్నయ్య .
సదరు పిడబ్ల్యూడి కాల్వ కింద 2500 ఎకరాలు పూర్తిగా నీరు పారకం లేక నీటి మోటర్లు సరిగా పనిచేయక పొలాల్లో పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని పూర్తిగా రైతులు నిరాశకు చెంది ఆత్మహత్యలకు పాల్పడకుండగా సదరు అధికారులే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్న రైతు హుస్సేన్ అయ్య.
అదే ఏ కాంట్రాక్టర్లకో ఇతరత్రా పనులకైతే ఆగమేఘాల మీద అధికారులు పూనుకొని కేవలం వారికి వచ్చే కమిషన్ల కోసం వారు బిల్లులు చెల్లించి వారి పనులు నిరాటంకంగా పనులు జరగడానికి చర్యలు తీసుకుంటారే గాని ఓ బక్క చిక్కిన రైతు ఆవేదన అర్థం చేసుకోవాలని వాపోతున్న రైతు చిన్న ఉసేనయ్య..

## జనతా వారధితో ప్రజా సమస్యల పరిష్కారం.!

**--అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తాం**

**--బాధితులకు భరోసా ఇచ్చిన అభిరుచి మధు.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:**
ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ 'జనతా వారధి' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాలలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల తీవ్రతను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశెట్టి చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల రవీంద్ర కుమార్, బెక్కెం నాగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో తాగునీటి పరిస్థితిపై మంత్రి - కలెక్టర్ సమీక్ష.

**..నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు.**

**..కెసి కెనాల్ ఆధారిత ప్రాంతాల్లోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి.**

**..నంద్యాల పట్టణ అభివృద్ధి క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోండి.**

**..పట్టణ సుందరీకరణ పనులో వేగం పెంచండి.**

**..స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నంద్యాల ముందంజలో ఉండాలనే లక్ష్యం.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 24:**
నంద్యాల పట్టణం (అర్బన్), రూరల్ మరియు గోస్పాడు మండలాల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ సహా సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నంద్యాల నియోజకవర్గంలో తాగునీటి పరిస్థితిపై మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో నంద్యాల నియోజకవర్గంలోని అర్బన్, రూరల్ ప్రాంతాలు మరియు గోస్పాడు మండలంలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా కే.సీ. కెనాల్‌పై ఆధారపడి ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరాలో సమస్యలు ఉన్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపాలిటీ సమన్వయం ఉంటే ఈ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని వారు తెలిపారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా మున్సిపల్ శాఖ అవసరమైన సహకారం అందించాలని మున్సిపల్ కమిషనర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
పట్టణాభివృద్ధి అంశంపై మంత్రి, కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల పట్టణంలో అనియంత్రితంగా జరుగుతున్న నిర్మాణాలను నియంత్రించి, క్రమబద్ధమైన అభివృద్ధి దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ సుందరీకరణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని, అలాగే స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి పట్టణాన్ని శుభ్రతలో ముందంజలో నిలపాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసులు, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులు, ఆర్డీఓ విశ్వనాథ్, తహసీల్దార్, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రమ్ములకు పెట్రోల్ ప్రజలకు కొరత.?

**--వాహనదారులకు నిరాకరణ. - ఆటోలో డ్రమ్ములకు సరఫరా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:**
నంద్యాల పట్టణంలోని కరెంటు ఆఫీస్ ఎదురుగా ఉన్న శ్రీ వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్‌లో పెట్రోల్ సరఫరాపై వివాదం నెలకొంది. సాధారణ వాహనదారులకు పెట్రోల్ లేదని చెప్పుతూ పంపిస్తున్నారని, అదే సమయంలో ఆటోలో తీసుకొచ్చిన డ్రమ్ములకు మాత్రం పెద్ద ఎత్తున పెట్రోల్ నింపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక లీటర్ పెట్రోల్ కూడా ఇవ్వకుండా నిరాకరిస్తున్న బంకు సిబ్బంది, వందల లీటర్లను డ్రమ్ములలో ఎలా నింపుతున్నారో అర్థం కావడం లేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యలు బ్లాక్ మార్కెట్‌కు పెట్రోల్ మళ్లింపుగా భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే పట్టణంలో కొందరు లీటర్ పెట్రోల్‌ను రూ. 150కు బ్లాక్‌లో విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని బంకుల వద్ద తాళ్లు కట్టి సాధారణ ప్రజలకు సరఫరా నిలిపివేసి, డ్రమ్ముల ద్వారా నిల్వలను బయటకు తరలిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.
ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఫార్మ్ పాండ్ తో కరువుకు చెక్

**- రైతు కుటుంబానికి కొత్త జీవం.**

**ఉపాధి హామీ పథకం ఫలితం**

**- సుభాషిణికి రు.70 వేల ఆదాయం.**

**వర్షాభావాన్ని జయించిన శాతనికోట రైతు కుటుంబం.**

**చిన్న కుంటడ పెద్ద లాభం - రైతుకు ఆదాయ భరోసా.**

**ఫార్మ్ పాండ్ తో పంటల రక్షణ, కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం.**



పని ప్రారంభ దశలో


పని ముగిసిన తర్వాత

**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు ఏప్రిల్ 24:**
నంద్యాల జిల్లా నందికోట్కూరు మండలం శాతనికోట గ్రామానికి చెందిన అల్వాల సుభాషిణి ఒక చిన్న సన్నకారు రైతు. 55 సంవత్సరాల వయస్సులోనూ, కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో ఆమె తన 1.40 ఎకరాల భూమిని ఆశ్రయించి వ్యవసాయం చేస్తున్నారు. ఆమె భర్త గోపాల్ రెడ్డి ప్రకృతి వ్యవసాయం పట్ల ఆసక్తి కలిగి ఉండడం వారి కుటుంబానికి ఒక బలం. అయితే, వారి వ్యవసాయ ప్రయాణం అంత సులభం కాదు. తక్కువ వర్షపాతం, కరువు పరిస్థితులు, పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులు... ఇవన్నీ కలిసి వారి ఆదాయాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. ఎకరానికి లక్ష రూపాయల వరకు ఖర్చు పెట్టినా, వర్షం లేకపోతే పంటలు ఎండిపోవడం సాధారణమైంది. కొన్ని సందర్భాల్లో అప్పులు తీసుకుని సాగు చేయాల్సిన పరిస్థితి కూడా ఎదురైంది.
ఈ కష్టకాలంలో వారికి ఆశాకిరణంగా నిలిచింది ఉపాధి హామీ పథకం గ్రామంలోని సిబ్బంది ప్రోత్సాహంతో, సుభాషిణి తమ పొలంలో 10 మీటర్లు x 10 మీటర్లు పరిమాణంతో, 2 మీటర్ల లోతుతో ఒక ఫార్మ్ పాండ్ తవ్వించుకున్నారు. ఇది కేవలం ఒక కుంట కాదు – వారి కుటుంబానికి ఒక సుస్థిర ఆస్తి. మొదట్లో ఈ పని చేయడం సవాలుగా అనిపించింది. భూమి విలువ ఎక్కువగా ఉండటం వల్ల రైతులు తమ పొలాల్లో కుంట తవ్వించడానికి వెనుకంజ వేశారు. శ్రామికులను సమీకరించడం కూడా కష్టమైంది. కానీ ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ మరియు ఇతర సిబ్బంది మార్గదర్శకత్వంతో ఈ పని విజయవంతంగా పూర్తయింది.
వర్షాకాలంలో ఫార్మ్ పాండ్ నిండిపోయింది. ఆ నీటిని ఉపయోగించి గోపాల్ రెడ్డి గారు ఆయిల్ ఇంజిన్ సహాయంతో పంటలకు నీరు అందించారు. ఫలితంగా, వారు ఆకుకూరలు, కూరగాయలు – పచ్చిమిర్చి, టమాటా, బెండకాయ, వంకాయ, క్యాబేజీ, పాలకూర, గోంగూర వంటి పంటలు పండించి మంచి దిగుబడి సాధించారు. ముఖ్యంగా, గతంలో వర్షాభావంతో పంటలు ఎండిపోయిన పరిస్థితి ఉండగా, ఇప్పుడు అదే పరిస్థితుల్లో కూడా ఫార్మ్ పాండ్ నీటితో పంటలను కాపాడగలిగారు. కేవలం మూడు నెలల్లోనే దాదాపు రు. 70,000 వరకు ఆదాయం పొందారు. మార్కెట్‌లో కిలోకు రు. 100 పైగా ధర లభించడం వారి ఆనందాన్ని మరింత పెంచింది. ఈ ఫార్మ్ పాండ్ వల్ల కేవలం పంటలకే కాదు, భూగర్భ జలాల స్థాయి పెరిగింది, పశువులకు నీరు లభించింది, మట్టి సంరక్షణ జరిగింది. ముఖ్యంగా, కుటుంబానికి ఆర్థిక భద్రత కలిగింది. అప్పుల భారాన్ని తగ్గించుకుని, సంతోషంగా జీవించగలిగే స్థితికి చేరుకున్నారు. ఒక చిన్న ఫార్మ్ పాండ్ ఒక రైతు కుటుంబ జీవితాన్ని ఎలా మార్చగలదో సుభాషిణి గారి కథ స్పష్టంగా చూపిస్తుంది. ఇది కేవలం నీటి నిల్వ కుంట కాదు – రైతుకు భరోసా, పంటకు రక్షణ, కుటుంబానికి ఆదాయం ఇచ్చే సుస్థిర ఆస్తి.

## దళిత క్రైస్తవుల గర్జన పోస్టర్‌ను విడుదల చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:** నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 'చలో నంద్యాల – దళిత, క్రైస్తవుల గర్జన' కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ దళిత క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం మరియు వారి హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. వచ్చే మే 09, 2026 (శనివారం) ఉదయం 9:00 గంటలకు నంద్యాలలోని దేవనగర్, ఎస్.పి.జి గ్రౌండ్స్ నందు గల రైడర్ మెమోరియల్ హాల్‌లో ఈ భారీ బహిరంగ సభ జరగనుందని తెలిపారు. దళిత క్రైస్తవ సోదర సోదరీమణులు అందరూ తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఒకరికి ఒకరు సహకరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్, రాజ్ మహేంద్ర, కార్యక్రమ కన్వీనర్లు యనమల రాజ్‌కుమార్, వెల్పుల విజయ్‌కుమార్, టిడిపి నాయకులు జార్జ్ ఇమ్మాన్యుయేల్, సౌభాగ్య, సురేష్ మరియు వివిధ దళిత, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ గర్జన సభకు దళిత క్రైస్తవ సోదర సోదరీమణులు, మేధావులు, రాజకీయ నాయకులు, యువత మరియు ప్రజా సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సభకు విచ్చేసే వారందరికీ భోజన వసతి కల్పించబడుతుందని వారు తెలియజేశారు

## జాతీయ స్థాయిలో అగ్రగామిగా ఏపీ పంచాయతీరాజ్ విభాగం.

**..స్వయంప్రతిపత్తి, స్వావలంబన దిశగా అడుగులు.**

**..ఫలితాన్నిస్తున్న ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ప్రణాళికలు**

**..గుడ్ గవర్నెన్స్, ఉమెన్ ఫ్రెండ్లీలో జాతీయ స్థాయిలో మొదటి స్థానం**

**..రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ లోనూ నంబర్ వన్ స్థానం.**

**..సంస్కరణలతో వ్యవస్థల బలోపేతం**

**..పారదర్శక విధానాలతో పల్లెల్లో అభివృద్ధి వెలుగులు**

**..పల్లె ప్రగతే పంచాయతీరాజ్ దినోత్సవానికి అసలైన నిదర్శనం అంటున్న ప్రజలు.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:**
నంద్యాల జిల్లా జనసేన పార్టీ నాయకులు దండు మురళీకృష్ణ మాట్లాడుతూ..స్థానిక సంస్థలు స్థానిక ప్రభుత్వాలుగా మారాలి. స్వయం ప్రతిపత్తి, స్వావలంబనతో ముందుకు సాగాలి. పల్లెలు జాతీయ సమగ్రత, సుస్థిరతకు మూల కేంద్రాలు కావాలి. ఇవీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు స్వీకరించిన గౌరవ ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిర్దేశించుకున్న లక్ష్యాలు. గత ప్రభుత్వ విధానాలతో పూర్తిగా నిర్వీర్యం అయిన పంచాయతీరాజ్ వ్యవస్థకు పునరుజ్జీవం పోస్తూ, ప్రతి అడుగులో పారదర్శకతతో కూడిన పాలన, సరికొత్త సంస్కరణలు అమలు చేసిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు 22 నెలల కాలంలో ఆ దిశగా ఎన్నో అడుగులు ముందుకు వేశారు. గ్రామీణ పాలనలో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారు. ఈ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిలో ఒక చారిత్రాత్మక దశకు చేరువయ్యింది. గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి దూరదృష్టితో కూడిన నాయకత్వంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (గ్రా=&=ణ) ప్రతి అడుగులో అపూర్వ విజయాలు అందుకుంటోంది. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (=+బూా) ర్యాంకింగ్స్‌లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం 24వ స్థానం నుంచి నంబర్ వన్ స్థానానికి చేరుకుంది. రెండేళ్లలో సాధించిన అద్భుతం ఇది.

- గ్రామ సభలు చారిత్రాత్మక ఘట్టం
- ఉద్యోగులకు పదోన్నతుల ఉత్సాహం
- మౌలిక వసతులు, గ్రామీణ అనుసంధానం

గిరి శిఖర గ్రామాలకు బాటలు వేసిన "అడవి తల్లి బాట"

- వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛ సంకల్పం

గ్రామీణ పారిశుధ్య నిర్వహణలో మ్యాజిక్ డ్రెయిన్స్, స్వచ్ఛ రథాల ద్వారా విప్లవాత్మక అడుగులు వేశారు.

- గ్రామీణోపాధికి జీవం పోస్తున్న చర్యలు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.

-డిజిటల్ పాలనతో పారదర్శకత

- జాతీయ స్థాయి అవార్డుల్లో సంచలనం

జాతీయ స్థాయి పంచాయతీ అవార్డులలో శ్రీ పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ విభాగం విశేష ప్రతిభ కనబరిచింది. మహిళా స్నేహపూర్వక పంచాయతీ విభాగంలో తిరుపతి జిల్లాకు చెందిన బొక్కసంపాళెం గ్రామ పంచాయతీ జాతీయ స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. సుపరిపాలన విభాగంలో విశాఖపట్నం జిల్లాలోని శృంగవరం గ్రామ పంచాయతీ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. పేదరిక నిర్మూలన మరియు మెరుగైన జీవనోపాధి విభాగంలో వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన చెమ్ముళ్లపల్లి గ్రామ పంచాయతీకి జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం దక్కింది. స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల విభాగంలో ప్రకాశం జిల్లాలోని గుండమాల గ్రామ పంచాయతీ తృతీయ స్థానాన్ని పొందింది. మండలం లేదా బ్లాక్ స్థాయిలో అందించే ప్రతిష్టాత్మక నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారానికి గాను చిత్తూరు జిల్లాలోని కుప్పం మండలం జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో నిలిచింది.
గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నిరంతర సహకారంతో, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చివరి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు చేరే వరకు పని చేస్తుంది. గ్రామాలకు నిర్మిస్తున్న రోడ్లతో స్వయం సమృద్ధ వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామన్న శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రగతి పథంలో అగ్రగామిగా నిలుపుతోంది.

EDITOR.PRINTED,PUBLISHED AND OWENED BY CHINNA MATHANGI SREENIVASULU AND PRINTED AT:JRD PUBLICATIONS, # 11-107, ABBAS NAGAR, DISTRICT- KURNOOL,ANDHRA PRADESH- 518002
AND PUBLUSHED FROM #24-100B, HARIJANAWADA, NANDYAL, ANDHRA PRADESH- 518501 RNI : APTEL/2023/89112, PHONE NO: 81211 33006, EMAIL ID : SREENIVAS.CM77@GMAIL.COM

# జిల్లాలో పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం.

**నంద్యాలలో ఇంధన సరఫరాపై కలెక్టర్, ఎస్పీ సమీక్ష.**
**..పెట్రోల్, డీజిల్ కొరతపై తక్షణ చర్యలకు ఆదేశాలు.**
**..వ్యవసాయ అవసరాలకు డీజిల్ సరఫరాకు ప్రాధాన్యత.**
**..బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన హెచ్చరికలు.**
**...పెట్రోల్ బంకుల వద్ద శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి.**
**..ఇంధన సంస్థలతో సమన్వయం - కొరత నివారణకు చర్యలు.**
**..జిల్లాలో 199 పెట్రోల్ బంకులు**
**- సరఫరా పర్యవేక్షణ కట్టుదిట్టం.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 24:** జిల్లాలో ఎక్కడా ఇంధన కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో, గత రెండు రోజులుగా జిల్లాలో ఏర్పడిన పెట్రోల్, డీజిల్ సరఫరా అంతరాయంపై జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల జిల్లాలో ఇంధన కొరత సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధతో తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులతో పాటు పెట్రోల్ బంక్ యజమానులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు, ముఖ్యంగా వ్యవసాయ కార్యకలాపాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లాలో ఇంధన డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా జరగడం లేదని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా మొత్తం 199 పెట్రోల్ బంకులు ఉన్నాయని తెలియజేస్తూ, జిల్లాకు అవసరమైన ఇంధన నిల్వలను సమకూర్చేందుకు ఉన్నతాధికారులతో సమన్వయం కొనసాగిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎక్కడా పెట్రోల్ లేదా డీజిల్ కొరత లేకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో వరి కోతలు కొనసాగుతున్న నేపథ్యంలో సుమారు 40 శాతం పనులు ఇంకా మిగిలి ఉన్నాయని, రైతులు మరియు వ్యవసాయ యంత్రాలకు అవసరమైన డీజిల్ సరఫరా నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఆదేశించారు. ఇంధనాన్ని నిల్వ ఉంచి బ్లాక్ మార్కెటింగ్ చేయడం, లేదా సాధారణ వినియోగదారులకు ఇవ్వకుండా ఇతర అవసరాలకు మళ్లించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పెట్రోల్ బంక్ యజమానులకు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ పెట్రోల్ బంకుల వద్ద ఎటువంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారులు రవిబాబు, హెచ్పిసిఎల్, బీపీసీఎల్, లోకల్ మరియు నయారా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నంద్యాల ఐఎంఏ, హైదరాబాద్ స్టార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య సదస్సు.

**...సదస్సులో ప్రసంగించిన హైదరాబాద్ స్టార్ లివర్ సెంటర్ వైద్య నిపుణులు.**

**..లివర్ వ్యాధుల వైద్యంలో వివిధ అంశాలపై ప్రసంగించిన లివర్ మెడికల్ నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డాక్టర్ రఘు రామ్ రెడ్డి, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సురేష్.**




ప్రసంగిస్తున్న ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సురేష్ ఎర్రా




ప్రసంగిస్తున్న లివర్ మెడికల్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీనివాస రెడ్డి.




ప్రసంగిస్తున్న స్టార్ హాస్పిటల్ లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డాక్టర్ రఘురామిరెడ్డి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:** భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాద్ స్టార్ హాస్పిటల్, స్టార్ లివర్ సెంటర్ సహకారంతో స్థానిక ప్రైవేట్ హోటల్ సమావేశ భవనంలో వైద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో జాతీయ ఐ.ఎం.ఎ. కేంద్ర కమిటీ సభ్యులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ సదస్సు ప్రారంభించారు. లివర్ వైద్యనిపుణులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి ఎలుకల మందు తాగిన వారిలో లివర్ పై ప్రభావం అంశంపై, లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డాక్టర్ రఘురాం రెడ్డి లివర్ ఫెయిల్యూర్ లో లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఆవశ్యకత గురించి, ఇంటర్వెషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సురేష్ హార్ట్ ఫెయిల్యూర్ లో నూతన చికిత్స విధానాలు అంశంపై మల్టీమీడియా సహకారంతో ప్రసంగించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం మెరుగుపరుచుకుంటూ, కొత్తగా ఆవిష్కరించిన ఆధునిక వైద్య విధానాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. అందుకోసమే ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులకు నిరంతర వైద్య విద్యా సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వక్తలను ఐఎంఏ నంద్యాల తరఫున జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు,డాక్టర్ మహమ్మద్ రఫీ లతోపాటు ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,నంద్యాల ఐ.ఎం.ఎ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్,స్టార్ ఆసుపత్రి ప్రతినిధి ఫక్రుద్దీన్,అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కోసం పనిచేసిన నాయకుల్లో మంత్రి ఫరూక్ పేరు ముందుంటుంది..!

**..నంద్యాల నూనెపల్లె జర్నలిస్టుల కాలనీలో అభివృద్ధి పనులు.**

**- మంత్రి ఫరూక్ సేవలు ప్రశంసనీయమని ఐరా రాష్ట్ర అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ వ్యాఖ్యలు..!**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 24:** నంద్యాల పట్టణంలోని నూనెపల్లె జర్నలిస్టుల కాలనీలో రోడ్లు,డ్రైనేజీ సౌకర్యాల ఏర్పాటు విషయంలో మంత్రి ఫరూక్ చేసిన సేవలు గుర్తుంచుకోవాల్సినవని ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 2018 సంవత్సరంలో శాసనమండలి చైర్మన్ హోదాలో ఉన్నప్పుడు ఆయన ముందడుగు వేసి కాలనీలో ప్రాథమిక వసతుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఆ సమయంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి,రోడ్ల నిర్మాణం,సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి కీలక పనులను చేపట్టడం ద్వారా కాలనీ నివాసుల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తగ్గడం,రవాణా సౌకర్యం సులభతరం కావడం వంటి ప్రయోజనాలు కలిగాయని చెప్పారు. ఇక జర్నలిస్టుల సంక్షేమం విషయంలో కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందని,అర్హులైన ప్రతి జర్నలిస్టుకు గృహ వసతి కల్పించడమే లక్ష్యంగా టిడ్కో గృహాల కేటాయింపు ప్రక్రియ కొనసాగుతోందని జయప్రకాష్ నారాయణ తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత పారదర్శకంగా,అర్హత ఆధారంగా గృహాల పంపిణీ చేపట్టబడుతుందని వెల్లడించారు.

అదనంగా,కాలనీలో మిగిలిన మౌలిక సదుపాయాల మెరుగుదలకు కూడా చర్యలు తీసుకోవాలని స్థానిక జర్నలిస్టులు కోరుతున్నారు. వీధి దీపాలు,తాగునీటి సరఫరా,పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని అభ్యర్థిస్తున్నారు.

మొత్తంగా,జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం అని,భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# ఖరీఫ్ లో.. నాడు... రబీలో.. నేడు.

# అన్నదాతకు కన్నీళ్లు..!





**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 24:** ఖరీఫ్ సీజన్ లో నాడు... రబీ సీజన్లో.. నేడు అన్నదాతకు కన్నీళ్లు మాత్రమే మిగిల్చాయి. గత ఏడాది ఖరీఫ్ సీజన్ నందు అక్టోబర్ లో తుఫాను, వీచిన పెనుగాలోల వల్ల మరియు ప్రస్తుతం రబీ సీజన్ నందు గత నాలుగు రోజుల క్రితం వీచిన పెను గాలులు అకాల వర్షం వల్ల అన్నదాత అపార నష్టం జరిగింది. గత ఏడాది ఖరీఫ్ సీజన్లో వరి, మొక్కజొన్న, అరటి, ఇతర మెట్ట పంటలు దెబ్బతిన్నాయి. ధరలు కూడా పాతాళానికి పడిపోయాయి. రబీ సీజన్లో అయిన అప్పుల ఊబి నుండి గట్టు ఎక్కకపోతామా అని అన్నదాత ఆశలతో పంటలు వేయగా గత నాలుగు రోజుల క్రితం వీచిన పెను గాలులు అకాల వర్షం వల్ల అన్నదాతకు ఎదురు దెబ్బ తగలడంతో పాటు ధరలు కూడా పడిపోవడం తో కుదేలైనట్లు తెలుస్తుంది. ప్రస్తుత సీజన్లో కూడా అరటి, మొక్కజొన్న, వరి, పసుపు తదితర పంటలకు మార్కెట్లో ధరలు పడిపోయినట్లు సమాచారం. దళారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతోపాటు ప్రభుత్వం ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ఈ సమస్య తలెత్తిందని రైతులు ఆరోపిస్తున్నారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్లో తుపానులు, అకాల వర్షాలు, పెనుగాల వల్ల నష్టపోయిన రైతులకు నేటికీ కూడా పరిహారం అందకపోవడం ఏమిటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఖరీఫ్ సీజన్లో, ప్రస్తుత రబీ సీజన్లో జరిగిన పంట నష్ట అంచనాలు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయని రైతులు విమర్శిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశాల్లో వీటిపై ఏ రోజైనా గళం ఎత్తారా.. ప్రజా ప్రతినిధులుగా ఉండి రైతులకు ఏమున్నా ఉపయోగపడుతున్నారా.? వారి స్వలాభం కోసం తప్ప జనాల ప్రయోజన కోసం ఏమి చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. శాసనసభలో కూడా రైతులకు న్యాయం చేస్తామని ఆదుకుంటామని ప్రకటిస్తున్న అవి ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్నదాతను ఆదుకునే వారే కరువయ్యారని వాపోతున్నారు. పాలకుల నిర్ణయం ఎలా ఉంటుందోనని వేచి చూచే ధోరణిలో రైతన్నలు ఉన్నట్లు తెలుస్తుంది.

# వేసవికాలంలో పిల్లలను కాల్వలు, కుంటలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లనీయవద్దు.

**..వేసవి కాలంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి.**

**కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా క్రైమ్ ఏప్రిల్ 24:** వేసవికాలపు సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో చిన్నపిల్లలు ఈత కోసం కాల్వలు, కుంటలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేకంగా గ్రామాలు, పల్లెల్లో మరియు పట్టణ శివారు ప్రాంతాల్లో ఉన్న కాల్వలు, కల్వర్టులు, చెరువులు మరియు నదులలో అకస్మాత్తుగా జారిపడే ప్రమాదం ఉండటం వల్ల చిన్నపిల్లలు ప్రాణాపాయ పరిస్థితుల్లో పడుతున్న ఘటనలు ప్రతి సంవత్సరం చోటు చేసుకుంటున్నాయన్నారు. కర్నూలు ఎస్పీ పిల్లల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు.

చిన్నపిల్లలను ఒంటరిగా బయటకు వెళ్లనీయవద్దు. కాల్వలు, కుంటలు, చెరువులు, నదుల దగ్గరకు వెళ్లకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి. ఈత రాని పిల్లలు నీటి కుంటల దగ్గరికి వెళ్లకుండా ఖచ్చితంగా నియంత్రించాలి. లోతైన ప్రాంతాలను గుర్తించి పిల్లలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే స్థానిక పోలీసులకు గాని, డయల్ 112 కు గాని లేదా డయల్ 100 కు గాని సమాచారం ఇవ్వాలి. వేసవికాలంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మరోసారి విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేస్తున్నాం.

**కొత్త పరిశ్రమలకు ప్రోత్సాహం అభివృద్ధి దిశగా జిల్లా. -..జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు, ఏప్రిల్, 24:** జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసి, కొత్త పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి ఊతంగా మొత్తం రూ. 1.88 కోట్లు ప్రోత్సాహకాలు మంజూరు చేయడంతో పాటు, సామాజిక న్యాయం దృష్ట్యా ఎస్సీ వర్గానికి చెందిన పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ రూ. 2.88 కోట్లు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ అందించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకింగ్ ప్రతినిధులు మరియు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో పరిశ్రమల విస్తరణ, ఎగుమతుల పెంపు కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు అవసరమైన సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందించడం ద్వారా కొత్త పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇది జిల్లాలో ఆర్థికాభివృద్ధికి తోడ్పడటంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతుందని తెలిపారు. జిల్లా పరిశ్రమలు మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ ద్వారా మొత్తం 21 క్లెయిమ్స్‌కు సంబంధించి కోటి 88 లక్షల 48 వేలు విలువైన పరిశ్రమలకు ప్రోత్సాహకాలు.

జిల్లాలో ప్రోత్సాహకాలు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఇందులో భాగంగా...

6 కంపెనీలకు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద రూ. 28 లక్షల 85 వేలు

8 కంపెనీలకు ఇంట్రెస్ట్ సబ్సిడీ కింద రూ. 39 లక్షల 80 వేలు7 కంపెనీలకు సేల్స్ ట్యాక్స్ సబ్సిడీ కింద రూ. 1కోటి 88 లక్షల 43 వేలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన.

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కార్యక్రమం కింద కర్నూలు జిల్లాలో సంప్రదాయ చేతివృత్తుల వారు మరియు కళాకారుల ఆర్థికాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపునకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ, మొత్తం రూ. 20.71 కోట్ల వ్యయంతో 8,475 యూనిట్లను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చర్మ కారులు, బంగారు, మెదలగు పనివారు తదితర సంప్రదాయ వృత్తులలో నిమగ్నమైన వారికి ఆధునిక పరికరాలు, ఆర్థిక సహాయం, శిక్షణ అందించి వారి జీవనోపాధిని బలోపేతం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ఈ పథకం ద్వారా గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరిగి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా, ఎస్సీ వర్గానికి చెందిన పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహంగా రూ. 2 కోట్ల 88 లక్షలు మొత్తాన్ని ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇది వెనుకబడిన వర్గాల ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలో పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొత్త పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చి, స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.




కల్లూరు మండలం తటకనపల్లె గ్రామంలో ప్రజలకు మెరుగైన తాగునీటి సదుపాయం కల్పించేందుకు వాటర్ ట్యాంక్ నిర్వహణ పనులను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, సి ఎస్ ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో తాజాగా మంజూరు పొందిన ఎంఏఎల పరిధిలో ఇప్పటివరకు 10 యూనిట్లలో ఫౌండేషన్ పనులు పూర్తయ్యాయని, మిగిలిన యూనిట్లలో కూడా ఫౌండేషన్ స్థాయిని వేగవంతంగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పరిశ్రమల స్థాపనలో ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. అలాగే పరిశ్రమలకు సంబంధించిన పన్నుల నిర్వహణ (టాక్స్ మేనేజ్‌మెంట్) పై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని, ఆదాయ వనరులు సక్రమంగా వినియోగించబడేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా పారదర్శకతతో వ్యవహరించాలని సూచించారు. సి.బి.యన్ విజన్ కార్యక్రమాల అమలులో సంబంధిత శాఖలు పరస్పర సమన్వయం చేసుకుని పనిచేయాలని, ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. యువతను స్వయం ఉపాధి వైపు దారితీసే విధంగా “వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్” కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వ పథకాలు గ్రామ స్థాయికి సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిఎం ఇండస్ట్రీస్ అశోక్ కుమార్, జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంఘ అధ్యక్షులు విజయకుమార్, రాజా మహేంద్ర నాథ్, కర్నూల్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్,కృష్ణ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, జెడి వ్యవసాయ శాఖ వరలక్ష్మి , ఏపీఎంఐపి పిడి సుధాకర్, ఎల్డీఎం రామచంద్రరావు, మార్కెటింగ్ ఏడీ నారాయణమూర్తి, ఎస్సీ ట్రాన్స్కో మహేశ్వర్ రెడ్డి , డి సి ఎల్ వెంకటేశ్వర్లు, డిటిసి శాంతకుమారి, జడ్.ఎం మధుసూదన్, పరిశ్రమల శాఖ డిడి లు జవహర్ బాబు, డేనియల్, డిస్ట్రిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి,మాధురి, డిడి గ్రౌండ్ వాటర్ సునీల్ కుమార్, ఫైర్ ఆఫీసర్ అవినాష్ జయసింహా, ఏ. డి. హార్టికల్చర్ రాజా కృష్ణా రెడ్డి, డి ఎస్ డబ్ల్యూ ఓ రాధిక తదితరులు పాల్గొన్నారు